వరి నాట్లు షురూ..



పగిడిమర్రిలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

- వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నం
- కనగల్ మండలంలో 30వేల ఎకరాల్లో సాగవనున్న వరి
- పత్తి సాగుపై ఆసక్తి అంతంతే..

కనగల్: వానాకాలం ప్రారంభం కావడంతో వ్యవసాయ పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు. కనగల్ మండలం ఆయకట్టు ప్రాంతం కావడంతో పత్తి సాగు కంటే వరిసాగుపైనే రైతులు ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే చాలా చోట్ల తుకాలు పోసి వరి నాట్లకు తమ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. కనగల్ మండలం వ్యాప్తంగా 11కిలోమీటర్ల మేర ఏఎమ్మార్పీ ప్రధాన కాలువ ఉండటంతో ఈ ప్రాంతం దిగువన మొత్తం ప్రధానంగా రైతులు వరిసాగే చేపడుతున్నారు. మండల వ్యాప్తంగా 50వేల ఎకరాల విస్తీర్ణం ఉంది. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 30వేల ఎకరాల్లో వరి సాగుచేయగా.. పత్తి 15వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 30వేల ఎకరాల్లో వరిసాగు, 10వేల ఎకరాల్లో పత్తి, మరో 10వేల ఎకరాల్లో ఇతర పంటలను రైతులు సాగుచేసే అవకాశం ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి బెజవాడ అమరేందర్‌గౌడ్ తెలిపారు.

పత్తి దిగుబడి సరిగా రాకపోవడంతో..

మండల వ్యాప్తంగా ఈసారి రైతులు పత్తిసాగును తక్కువగానే చేపడుతున్నారు. దీనికి కారణం పంట దిగుబడి తక్కువగా రావడంతోపాటు కూలి ధరలు పెరిగాయని రైతులు పేర్కొంటున్నారు. గతేడాది కంటే ఈసారి ఏకంగా 5వేల ఎకరాల్లో పత్తి సాగును రైతులు తగ్గించినట్లు వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మార్కెట్‌లో రేట్లు ఎప్పుడు ఏ విధంగా ఉంటాయో తెలవడం లేదని చెబుతున్నారు. మొదట్లో పత్తి క్వింటాకు రూ.10వేల పైచిలుకు అమ్మితే.. ధర ఇంకా పెరుగుతుందనే ఆశతో చాలా మంది పత్తి నిల్వ ఉంచడంతో అసలుకే ఎసరు వచ్చిందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఓ పక్క కొంత మంది రైతులు పత్తి సాగు చేస్తుండగా మరోపక్క పలువురి రైతుల ఇళ్లల్లో పత్తి నిల్వలు అలాగే ఉండటం గమనార్హం.

ప్రతి ఏటా వరి సాగుచేస్తా..



నాకున్న 16ఎకరాల్లో ప్రతి ఏటా వరిసాగునే చేపడతా. బోర్లు పుష్కలంగా పోస్తున్నాయి. దీంతో ఇతర పంటలు సాగు చేయాలనే ఆసక్తి ఉండదు. మా గ్రామంలో 95శాతం మేర వరినే సాగు చేస్తారు.

– సీత నాగరాజు, రైతు, పగిడిమర్రి

నీరు పుష్కలంగా ఉంది



కనగల్ మండల వ్యాప్తంగా మొదటి నుంచి రైతులు వరిసాగుపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రతి గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండడంతో పండించిన పంటను సొంత గ్రామంలోనే సులువుగా అమ్ముకుంటున్నారు. ముఖ్యంగా మండలంలోని 70శాతం గ్రామాల్లో నీరు పుష్కలంగా ఉండటంతో వరిసాగు చేస్తున్నారు.

– దోటి శ్రీనివాస్, యడవల్లి పీఏసీఎస్ చైర్మన్

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ టూటౌన్: బీసీ డిగ్రీ గురుకుల కళాశాలల ఏర్పాటు, వైద్య ఆరోగ్య శాఖలో 1828 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం నీలగిరి పట్టణంలోని ఎన్జీ కళాశాల వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కల్లూరి నవీన్‌గౌడ్, మైనం మనోహర్, సాయికుమార్, అరవింద్, మనోజ్‌కుమార్, శ్యాం, పవన్ కుమార్, గణేష్, శివకుమార్ పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణ పనుల పరిశీలన



షాదీఖానా పనులు పరిశీలిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని 14వ వార్డులో మినిస్టేడియం పక్కన రూ.కోటితో నిర్మించనున్న షాదీఖానా పనులను శనివారం నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట మైనార్టీ నాయకులు మోయిజ్, యూసుఫ్, ఫహీమ్, జాఫర్, వలి, షర్ఫొద్దీన్ తదితరులున్నారు.

స్టీల్ గ్లాసుల పంపిణీ

కనగల్: మండల పరిధిలోని రేగట్టే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన జంపాల శంకర్ 150 స్టీల్ గ్లాసులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వగిళ్ల సైదులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ ఐక్కలి రాంబాబు, గోలి నవీన్, ఎర్రోళ్ల సురేష్, పల్లె స్వామి, వేముల తరుణ్, బోగరాజు వినోద్, గురుమూర్తి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల అందజేత

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్, గట్టుప్పల్ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ అధ్యక్షుడు కానుల వెంకటేశం, సర్పంచ్ కుమారి ఇడం రోజా, లయన్స్ క్లబ్ ఎక్స్ జోన్ చైర్మన్ గోశిక కరుణాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ గట్టుప్పల అధ్యక్షుడు ఇడం కైలాసం, కార్యదర్శి భీమగాని జంగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ జంగయ్య, వగిల్ల శంకరయ్య, భీమగాని మల్లేశం, డాక్టర్ నర్సింహ, డాక్టర్ సాయిలు, ఖలీల్, హెచ్ఎం యాదయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం పంపిణీ

మునుగోడు: మండలంలోని ఇప్పర్తి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న స్కూల్ యూనిఫాంను శనివారం సర్పంచ్ బొజ్జ సుజాత, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, స్వరూప, రమాదేవి తదితరులున్నారు.

క్లుప్తంగా

రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్చాలి

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో 635 సర్వే నంబర్ భూమిలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో ఇళ్ల స్థలాలను కమర్షియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్చాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చికిలంమెట్ల అశోక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. 635 సర్వే నంబర్ భూమి కమర్షియల్ జోన్‌లో ఉండటంతో నూతనంగా ఇళ్లు కట్టుకునే వారికి అనుమతులు, బ్యాంక్ లోన్స్ రాక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

సచార్ కమిటీ తీర్మానాలు అమలు చేయాలి

చిట్యాల: ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సచార్ కమిటీ చేసిన 71 తీర్మానాలను అమలు చేయాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిట్యాలలో జరిగిన ముస్లిం మైనారిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింలు నివసించే వాడల్లో మౌలిక వసతులు కల్పించాలని, వ్యాపారాల నిర్వహణకు బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. మస్తీ అబ్దుల్ సమద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సయ్యద్ అన్వర్, మహమ్మద్ నిస్సార్, మహమ్మద్ అబ్దుల్ సలామ్, మహమ్మద్ అబ్దుల్లా, నూర్‌పాషా, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

నకిరేకల్: ప్రధాని మోదీ 9సంవత్సరాల పరిపాలన సందర్భంగా చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నకిరేకల్‌లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, నకిరేకల్ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పాలడుగు నగేష్, గుర్రం నాగచంద్రు, శ్యామ్, పెండెం చంద్రమోహన్, చినేని జాని, దున్న రమేష్, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహాన్ని పునర్నిర్మించాలి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని వైఎస్సార్ చౌరస్తాలో (సాగర్ రోడ్) వైఎస్సార్ విగ్రహాన్ని పునర్నిర్మించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి కోరారు. ఈమేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందజేశారు. 14 సంవత్సరాల నుంచి వైఎస్సార్ చౌరస్తాగా పిలవబడుతుందని, రోడ్డు విస్తరణలో విగ్రహం, దిమ్మె తొలగిస్తున్నారని, పట్టణంలో ఇతర విగ్రహాలను ఎక్కడ ఉన్న వాటిని అక్కడే ఉంచి రోడ్డు విస్తరణ పనులు చేశారని, కానీ ఇక్కడ విగ్రహం తొలగించడం సరికాదని తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న రాజు

మర్రిగూడ: సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి అప్పగించి మానవత్వం చాటుకున్నారు.. ఈ ఘటన మర్రిగూడ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. నాంపల్లి మండలం పకీర్‌పురం గ్రామానికి చెందిన ముదిగొంగ గణేష్ మర్రిగూడలో తమ బంధువుల శుభకార్యానికి వచ్చి రూ.18వేల విలువ గల వీటీ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. రాజాపేటతండాకు చెందిన పచ్చిపాల రాజుకు సెల్‌ఫోన్ దొరికినప్పటికీ స్విచాఫ్ అయింది. చార్జింగ్ పెట్టి సెల్‌ఫోన్ ఆన్ చేయగా పలువురు ఫోన్ చేయడంతో మొబైల్ తనకే దొరికిందని సమాచారం తెలియచేసి వట్టిపల్లి మాజీ ఎంపీటీసీ మారగోని వెంకటయ్య ఆధ్వర్యంలో బాధితుడికి సెల్‌ఫోన్ అందచేశారు. ఉదార స్వభావం కలిగిన రాజును పలువురు అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కనగల్: మండల పరిధిలోని బోయినపల్లి గ్రామానికి చెందిన సింగం సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు శనివారం గ్రామంలో రూ.10వేల నగదు అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ యేర్పుల సరస్వతి, బీమనబోయిన సైదులు, చిత్రం దుర్గయ్య, కదారి వెంకన్న, ఇద్దయ్య, సైదులు, శంకర్, లింగయ్య తదితరులున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నార్కట్‌పల్లి : విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందింది. ఈ ఘటన నార్కట్‌పల్లి మండలం షాపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. షాపల్లి గ్రామానికి చెందిన పజ్జూరి రమ గేదెలను రోజుమాదిరిగానే మేతకు తోలుకెళ్లింది. గ్రామ శివారులో గల వ్యవసాయ క్షేత్రం వద్ద ఇనుప స్తంభానికి విద్యుత్ సరఫరా అవుతోంది. ఆ స్తంభానికి తగిలి ప్రమాదవశాత్తు గేదె తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. రూ.60వేల నష్టం జరిగిందని బాధితురాలు వాపోయింది.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నకిరేకల్: బీసీల డిమాండ్ల సాధనకు జూలై 14, 15 తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్నగౌడ్ కోరారు. చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జూలై 14న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాను, 15న జాతీయ కార్యవర్గ సమావేశానికి బీసీలంతా హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అర్రూరి వెంకటేశ్వర్లు, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుగుడు రవి, నాయకులు నూనె కోటి, నాతి మహేష్, పుణ్యమూర్తి, వెంకన్న, కొండ శేఖర్, అంతటి రాములు, ఆకుల రుక్మయ్య, సంగెపు సత్యనారాయణ, ముక్కాముల శేఖర్ తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న మాదగోని శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టూటౌన్: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26న నిర్వహించాల్సిన బండి సంజయ్ సభ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వాయిదా పడిందని, త్వరలోనే జిల్లా కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, దాయం భూపాల్‌రెడ్డి, యాదగిరాచారి, పోతెపాక లింగస్వామి, ఐతరాజు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న డిప్యూటీ తహసీల్దార్

నార్కట్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో ఉదయం సముద్రం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఇందులో కొండపాక గ్రామానికి చెందిన 15మంది రైతులు ఉన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీధర్‌రావు, ఆర్ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనం 26న వేలం

నకిరేకల్: నకిరేకల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన టాటా అర్బన్ క్రూయిజర్ వాహనాన్ని సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం 10గంటలకు నకిరేకల్ ఎక్సైజ్ స్టేషన్‌లో రూ.10వేలు చెల్లించి టోకెన్ తీసుకోవాలని పేర్కొన్నారు. వేలంలో వాహనం దక్కించుకున్న వారిని మినహాయించి, వేలం పూర్తవగానే టోకెన్ డబ్బులు తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

కేతేపల్లి: మండలంలో 2023, జూన్ 18 తేదీ వరకు కొత్తగా భూమి పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం కోరారు. కేతేపల్లిలోని వ్యవసాయ కార్యాలయంలో శనివారం ఆయన రైతుబంధు దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జతచేసి జూలై 23 లోగా సంబంధిత ఏఈఓ లకు అందజేయాలని సూచించారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శేపూరి రవీందర్



నియామకపత్రం అందజేస్తున్న బండి

చిట్యాల: పట్టణానికి చెందిన శేపూరి రవీందర్ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా నియామకమయ్యారు. ఈమేరకు శనివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ నియామక ఉత్తర్వులు అందజేశారు. రవీందర్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా సైదులు

నకిరేకల్: టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నకిరేకల్‌కు చెందిన దొమ్మాటి సైదులు ఎన్నికయ్యారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు శనివారం ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కసాని జ్ఞానేశ్వర్, బీసీ సెల్ అధ్యక్షుడు సతీష్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణమాచారి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నూకల శ్రీధర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓబీసీ మండల అధ్యక్షుడిగా కృష్ణయాదవ్



మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీమనగోని కృష్ణయాదవ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత సమక్షంలో జిల్లా చైర్మన్ జిల్లెపల్లి పరమేష్ ఆధ్వర్యంలో తనను నియమించినట్లు శనివారం ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతిరెడ్డి, పానుగోటి విజయరామారావు, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి అనిల్‌రెడ్డి, జగన్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన జోలం అంజయ్యకు మంజూరైన రూ.16వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రామలింగయ్య, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై తీర్మానం



మాట్లాడుతున్న సిలివేరు ప్రభాకర్

నకిరేకల్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ అన్నారు. శనివారం నకిరేకల్‌లో జరిగిన సంఘం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెలా తప్పనిసరిగా వేతనాలు ఇవ్వాలని, జీఓ నంబర్ 60 అమలు, తదితర సమస్యలపై కమిషనర్, చైర్మన్, కలెక్టర్, సీడీఎంఏ, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ అధ్యక్షుడు వంటెపాక కృష్ణ, ఉపాధ్యక్షుడు నారగోని కృష్ణ, వంటెపాక కొండయ్య, ప్రధాన కార్యదర్శి బట్టు యాదయ్య, సభ్యులు కదిరె సైదులు, సలీం, సురేష్, శ్రవణ్, సావిత్రమ్మ, వెంకటమ్మ, యాదమ్మ, దేవకమ్మ, కళమ్మ, లింగమ్మ, పాండు, పరమేష్ తదితరులున్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నాంపల్లిలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముదిరాజ్‌లు

మర్రిగూడ: ముదిరాజ్ కులానికి చెందిన సోషల్ మీడియా రిపోర్టర్‌పై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దాడి చేయడం హేయమైన చర్య అని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యూత్ ఉపాధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయనను ఎమ్మెల్సీ పదవితోపాటు, బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నాంపల్లి: ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తిపై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దాడి చేయడాన్ని నిరసిస్తూ నాంపల్లి మండల కేంద్రంలో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పూల రామచంద్రం, పూల శ్రీను, సింగారపు గిరి, ఆడెపు సతీష్, ఈదయ్య, గిరి, శంకర్, వెంకటయ్య, రాజు, నాగరాజు, రామలింగం తదితరులున్నారు.

బస్‌షెల్టర్ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి గ్రామంలో సర్వే నంబర్ 130లో 40 ఏళ్ల క్రితం నిర్మించిన బస్‌షెల్టర్‌ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ రంగారెడ్డి చేరుకున్నారు. సంబంధిత శాఖ అధికారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ ఐతగోని వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేత



క్రీడాసామగ్రి అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి


నార్కట్‌పల్లి: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి శనివారం తన కుమారుడు దినేష్ రెడ్డి జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేశారు. అంతకు ముందు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఉప సర్పంచ్ దోనల శంకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ రూరల్: ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఉప్పునూతల వెంకన్నయాదవ్ కోరారు. శనివారం జి.చెన్నారం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు దిలీప్, రఘు, సుమాషా తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పదార్థాలపై కట్టడి ఏదీ?

- నాసిరకంగా తినుబండారాల తయారీ
- రంగురంగుల ప్యాకెట్లలో విక్రయం
- వాటిని తిని అనారోగ్యం పాలవుతున్న చిన్నారులు
- పట్టించుకోని ఫుడ్‌సేఫ్టీ అధికారులు



నార్కట్‌పల్లి : ఏదైనా వస్తువు కాస్తా కొత్తగా కనిపిస్తే చాలు చిన్నపిల్లలు ఆకర్షితులవుతారు. ఇదే అదనుగా భావిస్తున్న పలు కంపెనీలు కల్తీ పదార్థాలను ఆకర్షణీయమైన ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ప్రధానంగా విద్యాసంస్థల సమీపంలో, చౌరస్తాల్లో, కిరాణ షాపుల్లో, కాలనీల్లోని దుకాణాల్లో రంగురంగుల ప్యాకెట్లలో చిరుతిళ్లకు సంబంధించిన పదార్థాలు లభిస్తున్నాయి. వాటిని తింటున్న చిన్నపిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. నాణ్యత లేని ఆహార పదార్థాలు మార్కెట్‌లో విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. చుట్టపుచూపుగా మండల కేంద్రానికి నెలకోమారు వచ్చి తనిఖీ చేసి వెళ్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

దర్జాగా సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

ఎలాంటి గుర్తింపు లేని కంపెనీల పేరుతో వ్యాపారులు తినుబండారాలను మార్కెట్లో విక్రయిస్తూ దర్జాగా సొమ్ముచేసుకుంటున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో తినుబండారాల దుకాణాలు నడుస్తున్నాయి. నాసిరకమైన ఉత్పత్తులు హైదరాబాద్ వంటి నగరాల నుంచి నేరుగా మండలాల్లోని హోల్‌సేల్ దుకాణాలకు చేరుతున్నాయి. అక్కడి నుంచి వాహనాల ద్వారా గ్రామాల్లోని చిన్నచిన్న దుకాణాలకు చేరుతున్నాయి. మార్కెట్లో పుట్టగొడుగుల్లా వచ్చిన విషతుల్యమైన రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఆకర్షితులవుతున్న చిన్నారులు

మార్కెట్‌లో నాసిరకం కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అవి ఎక్కడ ఉంటాయో, ఎలా తయారు చేస్తారో ఎవరికీ తెలియని పరిస్థితి. తినుబండారాలకు రంగులు, టాట్ మసాల వేసి జోడిస్తున్నారు. అవి రుచిగా ఉండడంతో పిల్లలు ఇష్టంగా తింటున్నారు. ప్రతి కిరాణషాపులో వీటిని అమ్ముతుండడంతో పిల్లలు ఆకర్షితులవుతున్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు స్పందించి మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో కూడా దుకాణాలను తనిఖీ చేసి నాసిరకం ఉత్పత్తులను నివారించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జీర్ణక్రియ మందగిస్తుంది



ప్యాకెట్‌లలో ఉన్న కల్తీ పదార్థాలు పిల్లలు తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. తరచూ కడుపు నొప్పి, వాంతులు అవుతాయి. మలబద్ధకం సమస్య అధికంగా ఉంటుంది. పిల్లలకు ఎక్కువగా చిరు ధాన్యాలు, తినిపిస్తే ఆరోగ్యంగా ఉంటారు. గుర్తింపు ఉన్న కంపెనీలు తయారుచేసిన ఆహార పదార్థాలను మాత్రమే తినాలి.

– డాక్టర్ శ్రీనివాస్, అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వస్తే తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం. నేను జిల్లాకు ఇన్‌చార్జ్‌గా ఉండడం వల్ల పూర్తిస్థాయిలో తనిఖీ చేయలేకపోతున్నా. మూడు నెలల క్రితం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో బేకరీని తనిఖీ చేశాం. కిరాణ షాపుల్లో కల్తీ వస్తువులు విక్రయిస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వండి. తక్షణమే చర్యలు తీసుకుంటాం.

– స్వాతి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జిల్లా ఇన్‌చార్జ్

టీడీపీకి పూర్వవైభవం తేవాలి

నల్లగొండ రూరల్: టీడీపీకి పూర్వవైభవం తెచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలిచే విధంగా పూర్తి స్థాయిలో వార్డు, బూత్ కమిటీలు నియమిస్తామన్నారు. సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయ్‌కుమార్, క్రాంతి కుమార్, తిరుపతయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నియామకం

చండూరు(గట్టుప్పల్): కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండల నూతన కమిటీని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రకటించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా చెరుపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కంచుకుంట్ల సుదర్శన్, రావుల రమేష్, ప్రధాన కార్యదర్శులుగా బొడ్డు జగన్, మాదగాని సుధాకర్ గౌడ్, కట్ట లింగస్వామి ట్రెజరర్ శ్రీను, అడ్వయిజర్‌గా నామని బుచ్చయ్య, కార్యదర్శులుగా వగిళ్ల నర్సింహ, శ్రవణ్ కుమార్, వెంకటరమణ, ఐలయ్య, రాజు, పెద్దగాని హనుమంతు, అదేవిధంగా 13 మందిని సభ్యులుగా నియమించారు.